ప్రజల మద్దతు బీఆర్‌ఎస్‌కే : ఎమ్మెల్యే ముఠా గోపాల్



ముషీరాబాద్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్

ముషీరాబాద్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి టి. పద్మారావుగౌడ్‌ను గెలిపించాలని ఎమ్మెల్యే ముఠా గోపాల్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. బుధవారం ముషీరాబాద్ డివిజన్‌లో బద్దిపోచమ్మ దేవాలయం నుంచి పద్మారావుగౌడ్‌కు మద్దతుగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజల మద్దతు బీఆర్‌ఎస్‌కే ఉందన్నారు. కాంగ్రెస్, బీజేపీ ఓట్ల కోసం రాజకీయం చేస్తున్నాయని, ఆ రెండు పార్టీలకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు ముఠా జైసింహ, ఎడ్ల హరిబాబుయాదవ్, ముషీరాబాద్ డివిజన్ ఎన్నికల పరిశీలకులు రంజన్‌నాయుడు, మున్వర్‌చాంద్, ముషీరాబాద్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీధర్‌రెడ్డి, ఆకుల అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్య, వైద్యానికి ఆర్యవైశ్య సంఘం ప్రాధాన్యం

● మాజీ మంత్రి టీజీ వెంకటేష్



ఆర్యవైశ్య బాలికల వసతిగృహాన్ని ప్రారంభిస్తున్న మాజీ మంత్రి టీజీ వెంకటేష్ తదితరులు

ముషీరాబాద్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): తెలుగు రాష్ట్రాల్లో విద్య, వైద్యానికి వాసవీ ఆర్యవైశ్య సంఘం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు మాజీ మంత్రి టీజీ వెంకటేష్ అన్నారు. బుధవారం ముషీరాబాద్‌లో ఆర్యవైశ్య హాస్టల్ భవన ప్రాంగణంలో వాసవీ ఆర్యవైశ్య హాస్టల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించిన బాలికల వసతి గృహాన్ని అంతర్జాతీయ వాసవీ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గంజి రాజమౌళి గుప్తా, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తాతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వసతి గృహంలో ఆర్యవైశ్య కులస్థులతోపాటు పేద విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసించేందుకు ఉచితంగా వసతి కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య ఫెడరేషన్ నాయకులు మల్లికార్జున్, యాదయ్య, మూర్తి, పిల్లి ప్రభాకర్, ముత్యాల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

రేపు ఘంటసాల 'స్వరామృతధార'

చిక్కడపల్లి, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): ఘంటసాల గానవైభవాన్ని మరో యాభై ఏళ్ళు ముందుకు తీసుకెళ్ళే ప్రయత్నంలో భాగంగా ఈనెల 26న త్యాగరాయగానసభలో ఘంటసాల స్వరామృతధార పేరిట స్వరసామ్రాట్ డా. టి. శరత్‌చంద్ర సంగీత సారథ్యంలో నిర్వహిస్తున్నామని నిర్వాహకురాలు శివరమ్య ధరణి ప్రగడ తెలిపారు. కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని బుధవారం చిక్కడపల్లిలో ఆవిష్కరించారు.

సికింద్రాబాద్‌లో దానం గెలుపు ఖాయం : వీహెచ్



నల్లకుంటలో జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న మాజీ ఎంపీ వి. హనుమంతరావు



ఎన్టీఆర్ స్టేడియం నుంచి ర్యాలీగా వెళ్తున్న కాంగ్రెస్ నేతలు

రాంనగర్/కవాడిగూడ/ముషీరాబాద్/బర్కత్‌పుర/చిక్కడపల్లి, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ గెలుపు ఖాయం అని మాజీ ఎంపీ వి. హనుమంతరావు ధీమా వ్యక్తం చేశారు. బుధవారం దానం నాగేందర్ నామినేషన్ నేపథ్యంలో నల్లకుంట డివిజన్ మాజీ కార్పొరేటర్ గరిగంటి శ్రీదేవి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీని, కాచిగూడ నుంచి నిర్వహించిన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు.

- బాగ్‌అంబర్‌పేట నుంచి డివిజన్ అధ్యక్షుడు గడ్డం శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా దానం నామినేషన్ కార్యక్రమానికి తరలివెళ్లారు. ర్యాలీని వీహెచ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ కార్పొరేటర్లు దిడ్డి రాంబాబు, పి. జ్ఞానేశ్వర్‌గౌడ్, వి. నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.
- సికింద్రాబాద్‌లో దానం విజయం ఖాయమని కాంగ్రెస్ పార్టీ ముషీరాబాద్ నియోజకవర్గం ఇన్‌చార్జి గౌరీశంకర్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. అరవింద్ కుమార్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. దానం నామినేషన్ కార్యక్రమానికి ఎన్టీఆర్ స్టేడియం నుంచి కాంగ్రెస్ నేతలు బైకులు, కార్లతో ర్యాలీగా తరలివెళ్లారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కల్పనాయాదవ్, వాజీద్ హుస్సేన్, ముషీరాబాద్ ఏ అండ్ బి బ్లాక్ అధ్యక్షులు వీడీ కృష్ణ, అంజియాదవ్, డివిజన్ అధ్యక్షుడు పోతరాజు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.
- ముషీరాబాద్ నుంచి డివిజన్ అధ్యక్షుడు పెండం శ్రీనివాస్ యాదవ్, ఆలిండియా కాంగ్రెస్ ఫిషర్‌మెన్ కమిటీ కార్యదర్శి బిజ్జు శత్రు ఆధ్వర్యంలో నాయకులు దానం నాగేందర్ నామినేషన్ కార్యక్రమానికి బైక్‌లతో ర్యాలీగా తరలివెళ్లారు.
- సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం గెలుపు ఖాయమని ఆ పార్టీ సికింద్రాబాద్ జిల్లా సెక్రటరీ జనరల్ బంటారం యాదగిరిగౌడ్ అన్నారు.

నాగేందర్ నామినేషన్ కార్యక్రమానికి బుధవారం గాంధీనగర్ డివిజన్ నుంచి నాయకులు, కార్యకర్తలు 200 బైక్‌లతో ర్యాలీగా వెళ్లారు. గుర్రం శంకర్, అభిషేక్ కెన్నడీ, జయేందర్‌బాబు, శీలం సత్యనారాయణ, గుండు జగదీశ్ బాబు, మారిశెట్టి నర్సింగ్‌రావు, సురేష్, సుబ్బారావు, నర్సింగ్‌రావు పాల్గొన్నారు.



చిక్కడపల్లి నుంచి ర్యాలీగా వెళ్తున్న కాంగ్రెస్ శ్రేణులు



ముషీరాబాద్ నుంచి దానం నాగేందర్ నామినేషన్‌కు ర్యాలీగా వెళ్తున్న డివిజన్ అధ్యక్షుడు పెండం శ్రీనివాస్‌యాదవ్ తదితరులు

దానం నాగేందర్‌కు సీపీఎం మద్దతు

రాంనగర్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న దానం నాగేందర్‌కు సీపీఎం పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ఆ పార్టీ నగర కార్యదర్శి ఎం. శ్రీనివాస్ బుధవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ ఎన్నికల్లో బీజేపీని ఓడించడానికి సీపీఎం కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తుందన్నారు. దానం గెలుపు కోసం సీపీఎం నగర కమిటీ పనిచేస్తుందన్నారు.

జగన్ ఏజెంటుగా కేసీఆర్ మాటలు : టీడీపీ

రాంనగర్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): ఏపీలో వైఎస్‌ఆర్‌సీపీ గెలుస్తుందని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జగన్ ఏజెంట్‌గా మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షుడు పి. సాయిబాబా విమర్శించారు. బుధవారం టీడీపీ నగర కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏపీలో జగన్ చేసిన అరాచకాలు, అక్రమ పాలన వల్ల ఆ రాష్ట్ర ప్రజలు అన్ని రకాలుగా నష్టపోయారని పేర్కొన్నారు. జగన్ చేసే అక్రమ, అప్రజాస్వామ్య పాలనకు కేసీఆర్ మద్దతు పలుకుతూ మరోసారి తన అహంకార ధోరణిని స్పష్టం చేశారని ఎద్దేవా చేశారు. కేసీఆర్, జగన్ రెండు రాష్ట్రాలను దోచుకుని అప్పులపాలు చేశారని ఆరోపించారు. తెలంగాణలో బీఆర్‌ఎస్ ఒక్క ఎంపీ సీటు కూడా గెలుచుకోలేదని జోస్యం చెప్పారు. సమావేశంలో టీడీపీ నగర ప్రధాన కార్యదర్శులు నల్లెల కిషోర్, పలుస బాల్‌రాజ్‌గౌడ్, నాయకులు ప్రకాష్, నాగు నగేష్ తదితరులు పాల్గొన్నారు.



రాజారామ్మోహన్‌రాయ్‌కు నివాళులర్పిస్తున్న శంకరనారాయణ, జనార్దనమూర్తి తదితరులు

తొలి స్త్రీ పక్షవాది రాజారామ్మోహన్‌రాయ్

చిక్కడపల్లి, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): తొలి స్త్రీ పక్షవాది రాజారామ్మోహన్ రాయ్ అని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా అన్నారు. త్యాగరాయగానసభ ఆధ్వర్యంలో బుధవారం రాజారామ్మోహన్‌రాయ్ సంస్మరణ సమావేశం గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గుప్తా మాట్లాడుతూ.. రాజారామ్మోహన్‌రాయ్ మహిళల హక్కుల పోరాటయోధుడని అన్నారు. ప్రముఖ జర్నలిస్ట్ శంకరనారాయణ మాట్లాడుతూ.. బ్రహ్మసభ స్థాపించి సోదరభావం సమానత్వం, సౌభ్రాతృత్వం ప్రచారం చేసి రవీంద్రనాథ్‌ఠాగూర్, స్వామి వివేకానంద వంటి వారికి ఆదర్శప్రాయులు అయ్యారని అన్నారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, గుండవరపు గీతాదేవి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీలకు అధికారాలను బదలాయించాలి



మాట్లాడుతున్న మంచాల వెంకటస్వామి

రాంనగర్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): పంచాయతీలకు నిధులు, విధులు, అధికారాలను బదలాయించాలని మాజీ సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్‌పీటీసీ, కౌన్సిలర్, కార్పొరేటర్స్ యునైటెడ్ ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు మంచాల వెంకటస్వామి డిమాండ్ చేశారు. బుధవారం సుందరయ్యవిజ్ఞాన కేంద్రంలో రాజ్యాంగ సవరణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను వందశాతం అమలు చేయాలన్నారు. రాజ్యాంగం ప్రకారం పంచాయతీలకు రావాల్సిన అన్ని రకాల నిధులను విడుదల చేయాలని, మాజీ ప్రజాప్రతినిధుల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో నాయకులు ప్రసాద్, యాదగిరి, గంగాధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ముత్యాలమ్మ విగ్రహ పునఃప్రతిష్ఠాపన



ముత్యాలమ్మ విగ్రహ పునఃప్రతిష్ఠాపన చేస్తున్న అర్చకులు

అంబర్‌పేట, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): ముత్యాలమ్మ ఆలయంలో విగ్రహ పునఃప్రతిష్ఠాపన బుధవారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో గణపతి, మండప దేవత పూజ, మూలమంత్ర హవనం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు నరసింహ, సభ్యులు రమేష్, ఆంజనేయులు పాల్గొన్నారు.

ఎక్కువసేపు సెల్‌ఫోన్ మాట్లాడొద్దన్నారని

ఇంటి నుంచి వెళ్లిపోయిన ఇంటర్ విద్యార్థిని



హర్షిత

బర్కత్‌పుర, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): ఎక్కువసేపు సెల్‌ఫోన్ మాట్లాడొద్దని తల్లిదండ్రులు మందలించడంతో ఓ విద్యార్థిని ఇంటి నుంచి వెళ్లిపోయింది. కాచిగూడ ఎస్ఐ నరేష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఇందిరానగర్‌లో నివసిస్తున్న శంకర్ కుమార్తె బింగి హర్షిత(17) ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. ఆమె ఎక్కువసేపు సెల్‌ఫోన్ మాట్లాడుతుండడంతో తల్లిదండ్రులు మందలించారు. మనస్తాపం చెందిన హర్షిత మంగళవారం రాత్రి ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. ఆమె ఆచూకీ లభించకపోవడంతో తండ్రి శంకర్ కాచిగూడ పీఎస్‌లో బుధవారం ఫిర్యాదు చేశాడు.

ఇండియా కూటమి అభ్యర్థులకు మద్దతు

సమైక్యాంధ్ర పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షుడు కుమార్‌చౌదరి యాదవ్



సమావేశంలో మాట్లాడుతున్న గౌంటి కుమార్‌చౌదరి యాదవ్

నల్లకుంట, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమికి తమ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోందని సమైక్యాంధ్ర పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షుడు గౌంటి కుమార్ చౌదరి యాదవ్ వెల్లడించారు. బీజేపీ మతం పేరుతో రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. బుధవారం హైదర్‌గూడ ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్‌పరం చేస్తూ బహుళజాతి శక్తులకు వత్తాసు పలుకుతున్నారని, బడా పారిశ్రామికవేత్తలు అంబానీ, అదానీలకు దేశ సంపదను ధారదత్తం చేసేందుకు కుట్ర చేస్తున్నారని ధ్వజమెత్తారు. బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజలను చైతన్యం చేస్తున్నామన్నారు. ఇండియా కూటమి అభ్యర్థుల గెలుపునకు తమ పార్టీ శక్తివంచన లేకుండా కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో సమైక్యాంధ్ర పరిరక్షణ సమితి నాయకులు ఎం. ఐలయ్య, చిట్టిబాబు, ఆర్. సత్యనారాయణ, ఆర్. యేగేశ్వర్‌రావు, అర్జున్, గోవింద్, వీరేందర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ట్యాంక్‌బండ్‌పై పెండ్యాల రాఘవరావు విగ్రహం ఏర్పాటు చేయాలి



మాట్లాడుతున్న కొండపల్లి నిహారిణి

బర్కత్‌పుర, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, సమర యోధుడు మాజీ ఎంపీ పెండ్యాల రాఘవరావు చేసిన సేవలను ప్రభుత్వం గుర్తించి ఆయన కాంస్య విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలని రాఘవరావు కుమార్తె ప్రముఖ రచయిత్రి కొండపల్లి నిహారిణి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ రచయితల సంఘం నగర అధ్యక్షుడు కందుకూరు శ్రీరాములు, కార్యదర్శి సంపత్‌కుమార్‌తో కలిసి విలేకరుల సమాశంలో మాట్లాడారు. రాఘవరావు జైలులో ఉండి 1952లో జరిగిన తొలి లోక్‌సభ ఎన్నికల్లో వరంగల్ ఎంపీగా, పీడీఎఫ్ తరఫున మూడుచోట్ల నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి రెండు స్థానాల్లో విజయం సాధించారని గుర్తు చేశారు. జాతిపిత గాంధీజీ ఇచ్చిన పిలుపులో భాగంగా హరిజనోద్యమంలో పాల్గొన్నారని, 1987లో చనిపోయేంత వరకు పీడిత ప్రజల పక్షాన నిలిచి పోరాటం చేశారని ఆమె వివరించారు. రాఘవరావు జీవితమంతా దేశసేవకు అంకితం చేశారని, దేశ తొలి ప్రధాని నెహ్రూ ఆయనను అభినందించారని గుర్తు చేశారు. త్వరలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి రాఘవరావు చేసిన సేవలతో కూడిన వినతిపత్రం అందజేస్తామని ఆమె చెప్పారు.

సంప్రదాయ సంగీతాన్ని కాపాడుకోవాలి



డీవీ మోహనకృష్ణ, శోభారాజును సన్మానించిన నరసింహప్ప

చిక్కడపల్లి, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): సంప్రదాయ సంగీతాన్ని కాపాడుకోవాలని ఆదాయపన్నుల శాఖ విశ్రాంత ఉన్నతాధికారి నరసింహప్ప అన్నారు. మోహనకృష్ణ, శోభారాజు శాస్త్రీయ సంగీతం, లలిత సంగీతం ప్రచారానికి తమవంతు కృషి చేస్తున్నారని ప్రశంసించారు. రాగ రాగిణి సంస్థ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి త్యాగరాయగానసభలో ప్రముఖ గాయకులు డీవీ మోహనకృష్ణ, శోభారాజుకు ఆత్మీయ సత్కారం చేశారు. నరసింహప్ప మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ కళాకారులు కాలేరని అన్నారు. ప్రముఖ గాయకురాలు హైమావతి భీమన్న అధ్యక్షత వహించిన సభలో ముదిగొండ శివప్రసాద్, సత్యప్రసాద్, శైలజ, సంస్థ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమణకుమారి, సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. తొలుత అన్నమయ్య కీర్తనలు మధురంగా ఆలపించారు.



చంద్రశేఖర్‌రెడ్డికి కాంగ్రెస్ కండువా కప్పుతున్న అంజన్‌కుమార్ యాదవ్

పలువురు కాంగ్రెస్‌లో చేరిక

చిక్కడపల్లి, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు కొండ్రెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సంపత్‌కుమార్, హరీందర్‌రెడ్డి, చౌదరి, రాములు, వీరేందర్‌రెడ్డి, జగదీశ్‌రాజు, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

రాంనగర్: అంతర్జాతీయ ఆర్యవైశ్య సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ నీలా శ్రీధర్ బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రోహిత్‌చౌదరి ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రోహిత్ చౌదరి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి తగిన గుర్తింపు, గౌరవం ఇస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రోటోకాల్ సెల్ సెక్రటరీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



జాతీయ ప్రధాన కార్యదర్శి రోహిత్‌చౌదరి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన డాక్టర్ నీలా శ్రీధర్

28న ఉప్పల్ శిల్పారామంలో నృత్యోత్సవం

చిక్కడపల్లి, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): కూచిపూడి నృత్యగురువుల బృందం సిద్ధ నాట్యకళాసమితి ఆధ్వర్యంలో నాదమ్ శీర్షికతో ఈనెల 28న ఉప్పల్ శిల్పారామంలో నృత్యోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నామని సమితి అధ్యక్ష, కార్యదర్శులు వాణీరమణ, ఆర్. చంద్రశేఖర్ తెలిపారు. కార్యక్రమ పోస్టర్‌ను బుధవారం చిక్కడపల్లిలో ఆవిష్కరించారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థికి

ఇంటర్ హెచ్‌ఈసీలో 967 మార్కులు



అభ్యుదయ్

బర్కత్‌పుర, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో కాచిగూడలోగల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి అభ్యుదయ్ హెచ్‌ఈసీలో వెయ్యి మార్కులకు 967 మార్కులు సాధించి నగరంలో మొదటి స్థానంలో నిలిచారు. అభ్యుదయ్ ఇంటర్ మొదటి సంవత్సరంలో రాష్ట్ర స్థాయిలో మూడవ ర్యాంకు సాధించాడు. ఇదే కళాశాలకు చెందిన మధురిక హెచ్‌ఈసీ ద్వితీయ సంవత్సరంలో 928 మార్కులు సాధించిందని కళాశాల ప్రిన్సిపాల్ వైఎస్ స్వర్ణలత వెల్లడించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో కళాశాల విద్యార్థులు 67శాతం, మొదటి సంవత్సరంలో 45 శాతం ఉత్తీర్ణత సాధించారని ఆమె తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీలో ఎస్. కీర్తి 470 మార్కులకు 458, భూమిక 455 మార్కులు సాధించారని చెప్పారు. ద్వితీయ సంవత్సరంలో 216 మంది పరీక్షకు హాజరు కాగా 151 మంది, మొదటి సంవత్సరంలో 283 మంది పరీక్ష రాయగా 141 మంది ఉత్తీర్ణత సాధించారని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల సీనియర్ అధ్యాపకులు ప్రసాదరావు, హిస్టరీ లెక్చరర్ రాంమోహన్ తదితరులు పాల్గొన్నారు.

మహమ్మద్ గౌస్‌కు పలువురు నేతల నివాళి



గౌస్ భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

అంబర్‌పేట, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మహమ్మద్ గౌస్ భౌతిక కాయంపై ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, మాజీ ఎంపీ వి. హనుమంతరావు, కాంగ్రెస్ నాయకులు సత్తిబాబుగౌడ్, శంభుల శ్రీకాంత్‌గౌడ్, రావుల సుధాకర్ బుధవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబర్‌పేట ప్రజల మనిషిని కోల్పోయిందని వారు కొనియాడారు. గౌస్ అంత్యక్రియలు అంబర్‌పేట ముస్లిం శ్మశాన వాటికలో నిర్వహించారు.

నేషనల్ సిల్క్ ఎక్స్‌పో
సహజ నారపట్టు ప్రదర్శన సహిత అమ్మకం
వివాహానికి సరికొత్త సేకరణలు
నేడే చివరి రోజు
సమయం: ఉ.11.00 గం. నుండి రా.9.00 గం.ల వరకు
శ్రీ సత్య సాయి నిగమాగమం
శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్
• సిల్క్, కాటన్ శారీ • డిజైనర్ వేర్ • ఎత్నిక్ వేర్ • కుర్తి • ఫ్యాషన్ జువెల్లరీ • హోమ్ లైనెన్ • మరెన్నో...
M: 9441987009 | All Cards & UPI Accepted | Entry Free



NEW ERA JUNIOR COLLEGE
1-8-448 & 449, Vajra Complex, St. No. 10, Near Venkateshwara Swamy Temple, Chikkadapally, Hyd - 20.
Ph : 040-27605540, 040-27675540 Cell : 9849563211
Jr. MPC: K. Rakshitha H.N. 2461114809 466/470; P. Gowtham H.N. 2461117927 465/470; V. Shiva Teja H.N. 2461119660 461/470; P. Harshavardhan H.N. 2461115047 461/470; Safa Mehar H.N. 2461118328 457/470; Y. Sohan H.N. 2461118328 456/470
Jr. BiPC: G. Tulasi Shaivee H.N. 2461118355 429/440; Zahabiya Raheen H.N. 2461116851 427/440; K. Suchithra H.N. 2461119574 402/440
FREE ADMISSION FOR 10 GPA STUDENTS & SCHOOL TOPPER
50% CONCESSION FOR 9.5 GPA & ABOVE
Jr. MEC: N. Nikita H.N. 2461114745 479/500; Mamta Kumari H.N. 2461119423 479/500; Vandana Kumari H.N. 2461114259 472/500; Janvi Nagpal H.N. 2461117846 459/500; Jaini Sahithi H.N. 2461116888 455/500
Jr. CEC: Ankita Karan H.N. 2461119778 474/500; Spandana H.N. 2461115782 469/500; Bhoomika Rathod H.N. 2461119748 467/500; S. Nandini H.N. 2461115542 462/500; Anjali Thakur H.N. 2461119162 444/500
98 % PASS
Sr. MPC: B. Manasa H.N. 2461218669 963/1000; L. Dharani Priya H.N. 2461213878 962/1000; M. Sravani H.N. 2461215781 956/1000; A. Charan H.N. 2461217565 950/1000; V.G. Vedamayi H.N. 2461218190 938/1000
Sr. BiPC: K. Bhavana H.N. 2461214040 946/1000; Varsha Jain H.N. 2461214617 940/1000; H. Vaishnavi H.N. 2461215203 900/1000; Shaik Nasrin H.N. 2461215007 880/1000; J. Vivek H.N. 2461216771 876/1000
Sr. MEC: D. Santoshini H.N. 2461215345 978/1000; K. Sneha H.N. 2461214460 949/1000; Laxmi Kumari H.N. 2461214466 948/1000
ADMISSIONS ARE IN PROGRESS 2024 - 2025
Sr. CEC: Nazima Khatoon H.N. 2461214524 974/1000; J. Rajpurohith H.N. 2461217275 949/1000; Tishta Maiti H.N. 2461213993 943/1000; B. Malini H.N. 2461214180 939/1000
SRICHAKRA IIT & NEET ACADEMY
Our Premier Institute for Engineering & Medical Aspirant (A Unit of New Era Junior College)
విద్యార్థుల సత్ఫలితాలకు కారకులైన అధ్యాపకుల బృందానికి మరియు తల్లిదండ్రులకు ధన్యవాదములు - డైరెక్టర్స్

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
అంజిరెడ్డి : 99859 21362